మాటూరులో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

రాజకీయాలకతీతంగా అభివృద్ధికి సహకరించాలి

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

మోటకొండూర్, జనవరి 29 : రాజకీయాలకతీతంగా అభివృద్ధికి సహకరించాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కోరారు. సోమవారం మండలంలోని మాటూరులో గ్రామపంచాయతీ, గౌడ సంఘం భవనాలను ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వారంలో మరో రెండు గ్యారెంటీలను అమలు చేసుకోబోతున్నామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పోతిరెడ్డి స్వప్నాస్కైలాబ్‌రెడ్డి, ఎంపీపీ పైళ్ల ఇందిరాసత్యనారాయణరెడ్డి, జడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఇల్లెందుల మల్లేశ్‌గౌడ్, తాసీల్దార్ శాంతిలాల్, ఎంపీడీఓ వీరస్వామి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సంజీవరెడ్డి పాల్గొన్నారు.

ఆలేరును అభివృద్ధిలో నంబర్ వన్‌గా నిలుపుతా

రాజాపేట : ఆలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే నంబర్ వన్ స్థానంలో నిలుపుతామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. సోమవారం మండలంలోని దూదివెంకటాపురంలో రూ.20లక్షలతో నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ వస్పరి ధన లక్ష్మీవిష్ణు, ఎంపీపీ గోపగాని బాలమణీయాదగిరిగౌడ్, జడ్పీటీసీ చామకూర గోపాల్‌గౌడ్, నాయకులు బుడిగె పెంటయ్యగౌడ్, ఇంజ నరేశ్, ఐరేని నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండలంలోని కూరెళ్ల, రాఘవాపురంలో గ్రామపంచాయతీ భవనాలను తుక్కాపురం పాఠశాలలో ప్రహరీ నిర్మాణం పనులను ఆత్మకూరు(ఎం)లోని ఉన్నత పాఠశాలలో డైనింగ్‌హాల్, సీసీరోడ్డు పనులను ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ తండా మంగమ్మ, జడ్పీటీసీ నరేందర్‌గుప్తా, ఎంపీడీఓ నిరంజన్‌వళి, వైస్ ఎంపీపీ పద్మ, సర్పంచ్‌లు ఉప్పలయ్య, నగేశ్, కమలమ్మ, రాజు పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని మాసాన్‌పల్లిలో రూ.20 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం, రూ.8 లక్షలతో సీసీ రోడ్డు పనులకు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య శంకుస్థాపన చేశారు. అంతకు ముందు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహ పనులను ప్రారంభించారు. సీతారాంపురంలో మలి పెద్ది ప్రభాకర్‌రెడ్డి తండ్రి రాజిరెడ్డి మృతి చెందగా కుటుంబసభ్యులను, మాసాన్‌పల్లిలో ఓర్సు మైసయ్య కుటుంబసభ్యులను పరామర్శించారు. కార్యక్రమాల్లో సర్పంచులు ఏలూరి రాంరెడ్డి, తుమ్మ డెన్నిస్‌రెడ్డి, ఎంపీటీసీలు కెమిడి అనిత, కొర్న నరేశ్, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం, ఎంపీడీఓ శ్రీనివాసులు, పీఆర్ ఏఈ దామోదర్, ఆర్‌డబ్లూఎస్ ఏఈ అనూష, మాజీ డీసీసీబీ డైరెక్టర్ అండెం సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీలు ద్యాప కృష్ణారెడ్డి, రావుల హరితాదేవి పాల్గొన్నారు.

సదా లక్ష్మమ్మ ఫ్లెక్సీకి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

సదా లక్ష్మమ్మకు నివాళి

వలిగొండ, జనవరి 29 : మండలంలోని గొల్నేపల్లి సర్పంచ్ గూడూరు శివశాంత్‌రెడ్డి తల్లి సదా లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.. సోమవారం నిర్వహించిన దశదిన కర్మకు జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి, తుమ్మల వెంకట్‌రెడ్డి, కాటేపల్లి వెంకులు, చెరుకు శివయ్య పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరిస్తున్న మోదిరాందేవ్

బీసీ కుల గణన చేపట్టాలి

- బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోదిరాందేవ్

భువనగిరి సిటీ, జనవరి 29: బీసీ కుల గణన చేపట్టాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు పల్లగొర్ల మోదిరాందేవ్ డిమాండ్ చేశారు. ఈ నెల 5, 6న చేపట్టే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద సోమవారం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో జంతర్ మంతర్ వద్ద ధర్నాకు తరలిరావాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలంటే కేవలం ఓట్లు వేసి యంత్రాలుగానే చూస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీల కోసం ఢిల్లీలో ధర్నా చేస్తామని, బీసీ బిల్లుకు మద్దతు తెలుపుతామని చెప్పి ఇంతవరకు పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో సామాజికవేత్త బట్టు రాంచద్రయ్య, శ్రీకాంత్‌రెడ్డి, మధు, స్వాతి, రాజేశ్వరి, మమత, సాయి పాల్గొన్నారు.

రామలింగేశ్వరస్వామి ఆలయ కమిటీ ఎన్నిక

రామలింగేశ్వరస్వామి ఆలయ నూతన కమిటీ

ఆత్మకూరు(ఎం), జనవరి 29 : మండల కేంద్రంలోని రామలింగేశ్వరస్వామి ఆలయ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా గుండెగాని ఐలయ్యగౌడ్, డైరెక్టర్లుగా బూడిద శేఖర్, దిగోజు శ్రీనివాస్‌చారి, ఎలిమినేటి ఎలేందర్, యాస గోవర్ధన్‌రెడ్డి, గట్టు శేఖర్, రాచమల్ల సత్తయ్య, కొంగరి పర్శరాములు, మజ్జిగ నర్సయ్య, ఇంజమూరి నర్సింహ, పైళ్ల ప్రశాంత్, నరేశ్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జన్నాయికొడె నగేశ్, మాజీ చైర్మన్ జహంగీర్‌గౌడ్, అఖిలపక్ష నాయకులు చందర్‌గౌడ్, భిక్షపతి, దశరథగౌడ్, లక్ష్మారెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి తైక్వాండోలో ట్రినిటీ విద్యార్థికి గోల్డ్ మెడల్

విద్యార్థి సిద్ధార్థను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

చౌటుప్పల్, జనవరి 29 : జాతీయస్థాయి తైక్వాండో పోటీల్లో పట్టణంలోని ట్రినిటీ పాఠశాల విద్యార్థి బి.సిద్ధార్థ బంగారు పతకం సాధించాడు. ఈ నెల 27, 28న కర్ణాటకలో బెంగుళూర్‌లో నిర్వహించిన పోటీల్లో పతకం సాధించాడు. సోమవారం పాఠశాల ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల, డైరెక్టర్ కేవీబీ కృష్ణారావు విద్యార్థిని అభినందించారు. కార్యక్రమంలో కరాటే కోచ్‌లు ఎన్.శివ సాయి, బి.హేమంత్ పాల్గొన్నారు.

కాలుష్య పరిశ్రమల నియంత్రణకు చర్యలు

- రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- పలు గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రారంభం

గూడురులో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, చిత్రంలో జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

బీబీనగర్, జనవరి 29 : కాలుష్య పరిశ్రమల నియంత్రణకు చర్యలు తీసుకుంటామని, మూసీ నది ప్రక్షాళన చేసి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని గూడూరు, మహదేవ్‌పూర్, కొండమడుగులో ప్రభుత్వ నిధులతో పాటు దాతల సహకారంతో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ముందుగా మహదేవపూర్‌లో వేణుగోపాల స్వామి దర్శించుకొని మినీ బస్టాండ్ ప్రారంభించారు. అనంతరం గూడూరులో పంచాయతీ భవనం, కొండమడుగులో పంచాయతీ భవనం, పశువైద్య ఉప కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహదేవపూర్‌లో ప్రాచీన వేణుగోపాలస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని, ఆలయం ముందు రోడ్డును శివరాత్రి లోగా పూర్తి చేస్తామని తెలిపారు. కలెక్టర్ కార్యాలయ సమీకృత భవనానికి రావి నారాయణరెడ్డి పేరు పెట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పోచంపల్లి, రుద్రవెల్లి బ్రిడ్జి పనులకు సంబంధించి 20 రోజుల్లో టెండర్లు పిలుస్తామని చెప్పారు. త్వరలో ఐదు వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్, ప్రతి గ్రామానికి 100 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల అభివృద్ధికి రూ.120కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. దేశంలోనే బీబీనగర్ ఎయిమ్స్ ఉత్తమంగా నిలిచిపోతుందని, అందుకోసం ఎయిమ్స్‌లో రూ.1,124కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. భువనగిరిలో రూ.200కోట్లతో 10 ఎకరాల స్థలంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించడం జరుగుతుందని తెలిపారు. 100 కోట్లతో భువనగిరి ఖిల్లా రోప్ వే పనుల కోసం డీపీఆర్ సిద్ధమైందని, టెండర్లను పిలవడం జరుగుతుందన్నారు. కొండమడుగు గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి దాత చక్రధరరావు 60 లక్షలు ఇవ్వడంపై అభినందించారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ మహాదేవవ్‌పూర్ వేణుగోపాల స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసి పునర్ వైభవం తెస్తామని తెలిపారు. కొండమడుగులో చండీశ్వర్‌నగర్ దేవాదాయ శాఖ స్థలంలో రిజిస్ట్రేషన్లకు అనుమతించే విషయాన్ని, ఇండస్ట్రియల్ జోన్‌ను రెసిడెన్షియల్ జోనుగా మార్చేందుకు చర్యలు తీసుకోవాలని, బీబీనగర్‌లో పరిశ్రమల పొల్యూషన్ నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమాల్లో జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, కలెక్టర్ హనుమంతు కే జెండగే, డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేశ్‌చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, జడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి, సర్పంచులు గడ్డం బాల్‌రెడ్డి, కడెం లత రాజేశ్‌బాబు, ఉప సర్పంచ్ దండెం అనితాప్రభాకర్, నాయకులు పొట్లోళ్ల శ్యామ్‌గౌడ్, పంజాల రామాంజనేయులు గౌడ్, సురకంటి సత్తిరెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

12 నుంచి మార్కండేశ్వర బ్రహ్మోత్సవాలు

భూదాన్‌పోచంపల్లి, జనవరి 29 : పట్టణంలోని మార్కండేశ్వర స్వామి దేవాలయంలో ఫిబ్రవరి 12 నుంచి 19 వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ బడుగు చండీకేశ్వర్, ఉపాధ్యక్షుడు భోగ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి రుద్ర బాలరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 16న భద్రావతి భావన రుషిల కల్యాణం, 17న పార్వతీ పరమేశ్వరుల కల్యాణం, 18న శతఘటాభిషేకం, 19న రథోత్సవం ఉంటుందని పేర్కొన్నారు. కల్యాణకర్తలు, అన్నదాతలు, నైవేద్య నివేదన దాతలు ఫిబ్రవరి 2 లోపు పేర్లు నమోదు చేయించుకోవాలని కోరారు.

బోరు పనులు ప్రారంభం

చౌటుప్పల్, జనవరి 29 : తాగునీటి సమస్య పరిష్కారానికి దాతలు ముందుకు రావడం హర్షనీయమని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. సోమవారం మున్సిపాలిటీపరిధిలోని 17వ వార్డులో కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్ సొంత నిధులతో ఏర్పాటు చేసిన బోరు పనులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎండీ బాబాషరీఫ్, మల్లేశ్ పాల్గొన్నారు.



మల్లికార్జునస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

భక్తిభావంతో మానసిక ప్రశాంతత

- మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌డ్డి

తుర్కపల్లి, జనవరి 29 : భక్తిభావంతో మానసిక ప్రశాంతత కలుగుతుందని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని రుస్తాపురం మల్లికార్జునస్వామి ఆలయంలో భ్రమరాంభమల్లికార్జునస్వామి ఉత్సవాల్లో ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం ఆమె పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, సర్పంచ్ లావణ్య, ఎంపీటీసీ మోహన్ బాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుగులోతు మోతీరాం, గుంటి శ్రీశైలం, బంజార సేవ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు బూక్యా రవీందర్, బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు ర్యాకల రమేశ్, కోఆప్షన్ రహమత్‌ష రీఫ్, సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ నల్ల శ్రీకాంత్, భాస్కర్‌నాయక్, ఐలేశ్, నర్సింహ పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

భువనగిరి కలెక్టరేట్, జనవరి 29 : ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్‌రావు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులపై అలసత్వం వహించొద్దన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన పలు గ్రామాల నుంచి 22 దరఖాస్తులను స్వీకరించగా అందులో రెవెన్యూ -7, జిల్లా ఉపాధి కల్పన శాఖ-4, పోలీస్-3, మున్సిపాలిటీ, జిల్లా పంచాయతీరాజ్, నీటిపారుదల, వైద్య శాఖ, అటవీ శాఖ, డీపీఆర్ఓ, రోడ్లు భవనాల శాఖకు ఒక్క అర్జీ చొప్పున వచ్చాయన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పద్మజారాణి, సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సర్పంచుల పెండింగ్ బిల్లుల బాధ్యత ప్రభుత్వానిదే..

- యాదగిరిగుట్ట ఎంపీపీ శ్రీశైలం

యాదగిరిగుట్ట : సర్పంచులను సన్మానించి జ్ఞాపికలను అందజేసిన ఎంపీపీ శ్రీశైలం

యాదగిరిగుట్ట, జనవరి 29 : గ్రామాల అభివృద్ధిలో భాగంగా సర్పంచ్‌లు చేపట్టిన అభివృద్ధికి సంబంధించిన పెండింగ్ బిల్లులు మంజూరు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని ఎంపీపీ చీర శ్రీశైలం అన్నారు. సోమవారం యాదగిరిగుట్ట మండల పరిషత్ కార్యాలయంలో 23 గ్రామాల సర్పంచులకు జ్ఞాపికను అందజేసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే భాగ్యం కలుగడం అదృష్టంగా భావించాలన్నారు. పదవికాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలన వస్తుందని భావించొద్దని, ఎన్నికలయ్యే వరకు సర్పంచులుగా వ్యవహరించి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి తగు న్యాయం చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తోట కూరి అనూరాధ, సీఐ రమేశ్, తాసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీఓ చంద్రశేఖర్, ఎంపీటీసీలు కాల్నే అయిలయ్య, రేపాక మౌనిక, ఎర్ర పోచయ్య, సర్పంచ్‌లు తోటకూరి బీరయ్య, కుండె పద్మ, అనూరాధ, సరిత, చిన్న పులయ్య, సత్యనారాయణ, అరుణ, శ్రీరాములు, ధీరావత్ బుజ్జి, ఆరె స్వరూప, రజిత, యాదయ్య, భీమగాని రాములు, మెగిలిపాక తిరుమల, సత్యలక్ష్మి, శంకరయ్య, భాస్కర్, కవిత పాల్గొన్నారు.

రాజాపేట : సర్పంచ్‌ల పదవీకాలం ముగుస్తుండడంతో సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లను సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాయితీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ జ్ఞానసకాశ్, ఎంపీఓ దినకర్, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండలంలోని పల్లెపహాడ్‌లో సోమవారం సర్పంచ్ సుబ్బూరి వెంకటేశంతో పాటు ఉప సర్పంచ్ అంజమ్మ వార్డు సభ్యులు ధనమ్మ, కిష్టమ్మ, ఉమామహేశ్వరి, లక్ష్మీనారాయణ, గ్రామనాయకులను సన్మానించారు. గ్రామస్తులు పాల్గొన్నారు.



రాజాపేటలో : సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎంపీపీ బాలమణి, జడ్పీటీసీ గోపాల్‌గౌడ్

పోరు గర్జనను విజయవంతం చేయాలి

- ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా ఇన్‌చార్జి నరేశ్

పోరు గర్జన కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకులు

భువనగిరి కలెక్టరేట్, జనవరి 29 : డప్పు, చెప్పు వృత్తిదారులకు పింఛన్ ఇవ్వాలని, పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని ఫిబ్రవరి 29న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద నిర్వహించే పోరుగర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్‌టీఎస్ జిల్లా ఇన్‌చార్జి గ్యార నరేశ్ కోరారు. సోమవారం పట్టణంలోని రాయగిరిలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల శంకర్‌మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్‌మాదిగ తలపెట్టిన పోరుగర్జనకు భారీగా తరలిరావాలన్నారు. రాష్ట్రంలో డప్పు, చెప్పు వృత్తిదారులకు నెలకు రూ.5వేల పింఛన్ ఇవ్వాలని, పారిశ్యుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని, మంత్రి వర్గంలో మాదిగలకు సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. ట్యాంక్‌బండ్‌పై సదా లక్ష్మమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం పోరుగర్జన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మీసాల ఉప్పలయ్య, గ్యాదపాక మల్లేశ్, బోడ నరేశ్, మందుల పరశురాములు, కొంపల్లి సందీప్, అందె సుధాకర్, సిలివేరు అశోక్, ఎర్ర విజయ్, స్వామిదాస్, రాజు, అనిత, శంకర్, భూపతి కుమార్ పాల్గొన్నారు.

గ్రామ ప్రత్యేకాధికారుల నియామకం

ఆత్మకూరు(ఎం), జనవరి 29 : సర్పంచ్‌ల పదవీకాలం ఈనెల 31తో పూర్తికావడంతో గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు ఎంపీడీఓ నిరంజన్‌వళి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆత్మకూరు(ఎం)కు నిరంజన్‌వళి(ఎంపీడీఓ), కప్రాయపల్లికి షఫియొద్దీన్(డిప్యూటీ తాసీల్దార్), కోరటికల్‌కు కృష్ణ ప్రసాద్ (సీనియర్ అసిస్టెంట్), కూరెళ్లకు సంతోశ్‌కుమార్ (పశువైద్యాధికారి), లింగరాజ్‌పల్లికి రాజాలుబాయి(వసతి గృహం అధికారి), మోదుగుబావిగూడెం వెంకటరాజు (సీనియర్ అసిస్టెంట్), మోదుగుకుంటకు సమీర్ (సర్వేయర్), మొరిపిరాలకు గిరి (పశువైద్యాధికారి), పల్లెపహాడ్‌కు వెంకటరమణ(ఐబీ ఏఈ), పల్లెర్లకు పద్మావతి(ఎంపీఓ), పారుపల్లికి మల్లికార్జున్‌రావు(ఆర్ఐ), పోతిరెడ్డిపల్లికి సౌమ్య (ఏఈఓ), పుల్లాయిగూడేనికి క్రాంతి(ఏఈఓ), రాఘవాపురం సరిత (ఏఈఓ), రహీంఖాన్‌పేట జలకుమారి (తాసీల్దార్), రాయిపల్లికి విక్టరిజోగు (సూపరింటెండెంట్), సారగండ్లగూడెం జ్యోతి(అంగన్‌వాడీ సూపర్‌వైజర్), సర్వేపల్లికి జయంత్(ఎంఎస్ఓ), సింగారం శ్రీకర్(ఏఈఓ), టి.రేపాకకు సునీత(పీఆర్ ఏఈ), తిమ్మాపురం మనీషా(ఏఈఓ), తుక్కాపురం పాండు(సీనియర్ అసిస్టెంట్), ఉప్పలపహాడ్ కర్ణాకర్ (సీహెచ్ఓ)ను నియమించారు.

రేపు గద్దర్ జయంతి

భూదాన్‌పోచంపల్లి, జనవరి 29 : పట్టణంలోని జేవీ కన్వెన్షన్ హాల్‌లో ఈ నెల 31న ఉదయం 11 గంటలకు మహాజన గళం ఆధ్వర్యంలో గద్దర్ 76 జయంతిని నిర్వహిస్తున్నట్లు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల గణేశ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాయకులు, ప్రజలు హాజరుకావాలని కోరారు.

ఇల్లు లేని పేదలందరికీ స్థలం కేటాయించాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

భువనగిరి కలెక్టరేట్ : తాసీల్దార్ అంజిరెడ్డికి వినతి పత్రం అందిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

భువనగిరి కలెక్టరేట్, జనవరి 29 : ఇల్లు లేని పేదలందరికీ వెంటనే ఇంటి స్థలాలు కేటాయించి, ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలని, డబుల్ బెడ్రూం ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పల్లెర్ల అంజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం భువనగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం తాసీల్దార్ అంజిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దయ్యాల నర్సింహ, కొండాపురం యాదగిరి, బొల్లెపల్లి కిషన్, కళ్లెం లక్ష్మినర్సయ్య, పసునాదు నాగరాజు, గంటపాక చంద్రయ్య, ఎల్లయ్య, మైసయ్య పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండలంలోని పేదలందరికి ఇండ్ల స్థలాలు కేటాయించాలని తెలంగాణ వ్వవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో తాసీల్దార్ హరికృష్ణకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బొజ్జ బాలయ్య, బోయ యాదయ్య, మీసాల శ్రీను, యాట బాలరాజు, సాలయ్య పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ సరిత

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

- ఎంపీడీఓ సరిత

బొమ్మలరామారం, జనవరి 29 : చిరుధాన్యాలతో రోగ నిరోధక శక్తి పెరిగి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎంపీడీఓ సరిత అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రూరల్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్ ఎయిమ్స్ మిల్లెట్ ప్రమోషన్ కమిటీ బీబీనగర్ ఆధ్వర్యంలో సోమవారం గర్భిణులు, బాలింతలకు చిరుధాన్యాల వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్‌హెచ్‌టీసీ ఇన్‌చార్జి డాక్టర్ గోవిందర్‌రాజు, ఎయిమ్స్ వైద్యులు వీక్షణ జైన్, సందీప్ దోలే, విజయ్, మండల వైద్యాధికారి శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

భువనగిరి కలెక్టరేట్, జనవరి 29 : పట్టణ పరిధిలోని రాయగిరి జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు విశ్రాంత ఉపాధ్యాయులు సోమ సీతారాములు, గడ్డం నర్సింహరెడ్డి సహకారంతో రూ.12వేల విలువ గల స్టడీ మెటీరియల్‌ను సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఆండాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీజేపీని ఓడించడమే దేశభక్తుల కర్తవ్యం

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సుదర్శన్

సమావేశంలో మాట్లాడుతున్న సుదర్శన్

చౌటుప్పల్, జనవరి 29 : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే దేశభక్తుల కర్తవ్యమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్ నిర్వహించిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారం చేపట్టి 10 ఏండ్లు గడస్తున్న పేదలకు చేసింది ఏమీ లేదన్నారు. మతోన్మాద విధానాలను రెచ్చగొడుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని విమర్శించారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, దోనూరి నర్సిరెడ్డి, బండారు నర్సింహ, ఎండీ పాషా, దండ అరుణ్‌కుమార్, అవ్వారు రామేశ్